18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 28 అక్టోబర్ 2024
పేజీలు 8

## ప్రైస్ అవార్డుకు ఎంపికైన వీఎంసీ

అవార్డు అందుకోనున్న వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

8



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నేడు

# పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు కండి

## ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు అక్టోబర్ 27 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గం పరిధిలోని పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. పామర్రు పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రానున్న కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమంలో పట్టభద్రులంతా ఉత్సాహంగా తమ ఓట్లను నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రులు ఓటు నమోదు చేసుకునేందుకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గాని, తమ పార్టీ కార్యాలయంలో గాని ధ్రువపత్రాలను అందిస్తే ఓటరుగా నమోదయ్యేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకుని అనంతరం జరిగే ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు కట్టుబడి ఉందన్నారు. దానిలో భాగంగా ఇప్పటికే ఉపాధ్యాయుల 2

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



6

## అనుమతి తప్పనిసరి

దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి

పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ 2



## బాణాసంచా అమ్మకాలకు అనుమతి తప్పనిసరి



6




## ఇంటి దొంగతనాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

8లో

## కొనసాగుతున్న చేరికలు

జనసేన పార్టీలోకి ఆహ్వానించిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను

3లో



## ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవం

2



అవనిగడ్డలో జిల్లా కోర్టు బెంచ్ ఏర్పాటుకు రంగం సిద్ధం • 3లో..

నాల్గవ తరగతి ఉద్యోగుల న్యాయమైన సమస్యలపై సుదీర్ఘ చర్చ • 4లో..

ప్రజల ఆకాంక్షలను చంద్రబాబు కచ్చితంగా నెరవేర్చుతారు • 8లో..

(మొదటిపేజీ తరువాయి)

## దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి

### పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ :** మండలంలో అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అర్జున్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై అర్జున్ మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అర్జున్ హెచ్చరించారు. దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు కండి



నియామకం కోసం డీఎస్సీ నోటిఫికేషన్ వెలువరించిందన్నారు. అలాగే రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చే ప్రయత్నంలో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ఉన్నారని, పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు స్వయం ప్రతిపత్తితో ఎదిగేందుకు కూడా అవకాశాలను తమ కూటమి ప్రభుత్వం కల్పించనుందన్నారు. కావున పట్టభద్రులంతా ఈ విషయాలను గమనించి తమ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే గతంలో పట్టభద్రుల ఓటర్ల జాబితాలో ఉన్నప్పటికీ వారంతా తిరిగి నూతన ఓటరుగా చేరాల్సిన అవసరం ఉందన్నారు. కావున ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వల్లూరుపల్లి గణేష్ కుమార్, కేదరాశిపల్లి శ్రీను, దాలిపర్తి ప్రసాద్, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ పాలనా ఉత్తర్వుల అమలుకు కట్టుబడి ఉంటేనే జీతాలు చెల్లించండి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ తరపున చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ జారీ చేసిన పాలనా ఉత్తర్వుల అమలుకు కట్టుబడి వ్యవహరించి ఉంటేనే సమాచార కమిషనర్ జీతం చెల్లించాల్సిందిగా ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సమాచార కమిషనర్లపై ప్రధాన సమాచార కమిషనర్ జారీ చేసిన పాలనా ఉత్తర్వులు వర్తించవని, కనుక తాను అటెండెన్స్ సిస్టమ్ (హాజరు విధానం) అనుసరించాల్సిన అవసరం లేదని, అందు వల్ల తనకు సెప్టెంబర్ నెల 2024 సంవత్సరపు జీత, భత్యాలు చెల్లించాల్సిందిగా ఆదేశించాలని కోరుతూ సమాచార కమిషనర్లలో ఒకరైన చావలి సునీల్ హైకోర్టులో రిట్ పిటిషన్ ను దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్ శనివారం హైకోర్టులో జస్టిస్ వి.సుజాత ముందుకు విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపు న్యాయవాది తన క్లయింట్ కు సెప్టెంబర్ 2024 నెల జీత భత్యాలను చెల్లించకుండా చీఫ్ కమిషనర్ నిలిపి వేశారని, అలాంటి అధికారం ఆయనకు లేదని, అందు వల్ల జీత భత్యాలు చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయడానికి తమకు సమయం ఇవ్వాలని సాధారణ పరిపాలన శాఖ జీపీ కోర్టుకు విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ తరపు న్యాయవాది పి.రవికాంత్ వాదనలు వినిపిస్తూ చీఫ్ కమిషనర్ జారీ చేసిన పాలనా ఉత్తర్వులలో ఎక్కడా కమిషనర్ల జీతాలు నిలిపి వేయాలనే అంశమే లేదని, కమిషనర్లు అటెండెన్స్ రిజిస్టర్లో సంతకాలు చేయడంతో పాటుగా, ముఖ గుర్తింపు విధానం (ఎఫ్ ఆర్ ఎస్) పాటించాలని మాత్రమే ఉందని, ఆ ప్రాతిపదికనే జీతాల బిల్లును రూపొందించాలని పాలనా ఉత్తర్వులలో ఉందనే విషయం కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత చీఫ్ కమిషనర్ జారీ చేసిన పాలనా ఉత్తర్వులకు సంబంధిత సమాచార కమిషనర్ కట్టుబడి వ్యవహరించి ఉంటేనే సదరు కమిషనర్ జీత భత్యాలు చెల్లించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

# దేశంలో మరే రాష్ట్రానికి లేని కనెక్టివిటీ ఆంధ్రప్రదేశ్ సొంతం

### పెట్టుబడులకు అన్నివిధాలా అనువైన వాతావరణం ఉంది

### అమెరికా పారిశ్రామికవేత్తలకు మంత్రి నారా లోకేష్ ఆహ్వానం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌కు దేశంలో మరే రాష్ట్రానికి లేనివిధంగా జల, రోడ్డు, వాయు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి, సుమారు వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతానికి రోడ్డు కనెక్టివిటీ అనుసంధానమై ఉంది, భారత్ లో ప్రస్తుతం పెట్టుబడిదారులకు అన్నివిధాలా అనువైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాన్ ఫ్రాన్సిస్కోలో డ్రాప్ బాక్స్ కో ఫౌండర్ సుజయ్ జస్వా నివాసంలో పలువురు పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. అమరావతి రాజధాని పరిసరాల్లో ప్రభుత్వరంగంలో 3బిలియన్ డాలర్లు, ప్రైవేటు రంగంలో 4.5బిలియన్ డాలర్లతో వివిధ నిర్మాణాలు, అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. వీటికితోడుగా రాష్ట్రంలోని మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ, మూలపేట ప్రాంతాల్లో కొత్తగా గ్రీన్ ఫీల్డ్ పోర్టులు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు. ఏడాదిన్నరలో పూర్తికానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా పెద్దఎత్తున ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోనున్నాయని అన్నారు. అమరావతిలో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం, రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఎఐ సంస్థలకు అవసరమైన మ్యాన్ పవర్ అందుబాటులో ఉంటుంది. అన్నివిధాలా అనుకూల వాతావరణం కలిగిన ఏపిలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో క్లారిటీ ఎఐ సిటిఓ నిశ్చల్ నాదముని, గ్రీన్ ఓక్స్ ఫౌండర్ నెయిల్ మెహతా, జడ్విఐ ప్లేసర్ ఎఐ సంస్థకు చెందిన నోయెమ్ బెన్, ఆర్బి ఎఐ ప్రతినిధి బెల్లా లియు, జెట్ సింథసిస్ సంస్థ ప్రతినిధి రియో షిమా, పారిశ్రామికవేత్తలు థామస్ ప్యుయాగ్, ఎలెన్ జస్వా, అనిమేష్ కొరటాల, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందసభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలోనూ మంత్రి నారా లోకేష్‌కు అభిమానుల తాకిడి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** పెట్టుబడుల సాధన కోసం అమెరికా వెళ్లిన రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కు అక్కడ కూడా అభిమానుల తాకిడి తప్పలేదు. శాన్ ఫ్రాన్సిస్కోలో ఒకవైపు పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలతో క్షణం తీరికలేకుండా బిజీబిజీగా ఉంటూనే... మరోవైపు తమను కలిసేందుకు వచ్చిన అభిమానులను నిరాశపర్చకుండా ఫోటోలు దిగారు. శాన్ ఫ్రాన్సిస్కోలో మంత్రి బసచేసిన ఫోర్ సీజన్స్ హెూటల్ వద్దకు వచ్చిన సుమారు 200 మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులతో ఫోటోలు దిగిన లోకేష్ వారిని ఆప్యాయంగా పలకరించి వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. ఇదిలావుండగా 2వరోజు మంత్రి లోకేష్ పలువురు పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. గూగుల్ సిటిఓ ప్రభాకర్ రాఘవన్, జనరల్ అటమిక్స్ సిఇఓ డాక్టర్ వివేక్ లాల్, నియోట్రైబ్ వెంచర్స్ ఫౌండర్ కిట్టూ కొల్లూరి, జనరల్ కేటలిస్ట్ ఎండి నీరజ్ అరోరా, ఐ స్పేస్ ప్రెసిడెంట్ రాజేష్ కొత్తపల్లి, సిఎఫ్ఓ ప్రసాద్ పాపుదేసి, గూగుల్ మాజీ అధికారి సారిన్ సువర్ణ, స్మియోటా కంపెనీ ప్రతినిధులతో మంత్రి లోకేష్ వన్ టు వన్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో కొత్తగా తెచ్చిన పారిశ్రామిక పాలసీలు, ప్రోత్సాహకాలను మంత్రి లోకేష్ వారికి వివరించారు.

# కనీస వేతనాల జీవోను అమలు చేయాలి



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** కనీస వేతనాల జీవోను అమలు చేయాలని కోరుతూ నేడు ఉదయం 10 గంటలకు ( 28వ తేదీ సోమవారం) తాహసిల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మికులతో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు శివ నాగ రాణి పిలుపునిచ్చారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం మేస్త్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కళ్యాణ్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. షేర్ మహద్ పేట గ్రామంలో గత వారం రోజులుగా వ్యవసాయ కూలీలు స్వచ్ఛందంగా తమకు కూలి రేట్లు పెంచాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు వారు మద్దతు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం కూలీలకు కనీస వేతనం ఇవ్వాలని, జీవో నెంబర్ 73 ను 2012 వ సంవత్సరంలో విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం ఇప్పుడు కూలీలకు కలుపు తీత, ఇతర తేలక పాటి పనులకు కనీసం మన ప్రాంతంలో 438 రూపాయలు ఇవ్వవలసి ఉన్నది కానీ కూలీలు అడిగేది గొంతెమ్మ కోరికలని, కూలి పెంచేది లేదని వచ్చే సంవత్సరం పెంచుతామని రకరకాల కారణాలతో కూలీలను రైతులు పాలయాపన చేస్తున్నారని అన్నారు. కూలీలు అడిగే కనీసం 300 రూపాయలు కూలిని ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు కూడా సహృదయంతో ఆలోచించి కూలీలు అడిగిన కూలి రేట్లు ఇవ్వాలని కోరారు. కూలి రేట్లు కోసం జరిగే ఉద్యమంలో వ్యవసాయ కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘం అండదండలుగా ఉంటుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని కూలి రేట్లు పెంపు కోసం కృషి చేయాలని నేడు జరిగే తహసిల్దార్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో కూలీలు, మేస్తుర్లు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాకనబోయిన లింగారావు, జుజ్జువరపు వెంకట రావు, మేస్త్రులు, కూలీలు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే తాతయ్య



పెనుగంచిప్రోలు, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ : మండలంలో అనిగండ్లపాడు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ముందుగా అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాజకీయాల కోసమే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తుందని, అందులో భాగంగానే దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీ తీసుకోలేని నిర్ణయంతో కష్టపడిన కార్యకర్త కుటుంబాలను ఆదుకోవడం కోసం 100 రూపాయలతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.ప్రతి టీడీపీ కార్యకర్త విధిగా 100 రూపాయలతో కట్టి సభ్యత్వం నమోదు చేసుకుంటే 5 లక్షల రూపాయల భీమా వర్తిస్తుందని, అలాగే మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు తెలుగుదేశం పార్టీ ఇచ్చేలా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో ఆలోచించి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, ఎంపీటీసీ పొందూరి విజయలక్ష్మి, వివిధ హోదాలలో ఉన్న గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ డ్రోన్ విజన్‌లో కీలక పాత్ర పోషిస్తున్న ఐఓ టెక్ వరల్డ్ ఏవిగేషన్

విజయవాడ మేజర్ న్యూస్ : డ్రోన్ టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా ఉన్న ఐఓ టెక్ వరల్డ్ ఏవిగేషన్ సంస్థ ఆంధ్ర ప్రదేశ్ యొక్క డ్రోన్ పాలసీ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన సంస్థల్లో స్థానం సంపాదించింది. తమ ఐఓ టెక్ వరల్డ్ ఏవిగేషన్ షార్ట్‌లిస్ట్ చేయబడినందుకు గర్వంగా ఉందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. పరిశ్రమలో ప్రముఖంగా ఐఓ టెక్ వరల్డ్ ఏవిగేషన్ సంస్థ అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో దాని నైపుణ్యం, వినూత్న పరిష్కారాలను తెరపైకి తెస్తుందన్నారు. డ్రోన్ పరిశ్రమలో ప్రముఖ ఆవిష్కర్త గా ఐఓ టెక్ వరల్డ్ ఏవిగేషన్ నిలుస్తుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి అద్భుతమైన డ్రోన్ పాలసీ కార్యక్రమం కోసం తన షార్ట్‌లిస్ట్‌ను ప్రకటించినందుకు ఆనందంగా ఉన్నారు. భారత డ్రోన్ పర్యావరణ వ్యవస్థను వేగంగా మారుస్తున్న డ్రోన్ సిస్టమ్ డిజైన్, తయారీ (డీఎస్ డీఎం), డ్రోన్-ఎనేబుల్డ్ టెక్నాలజీ, సర్వీసెస్ ( డీఈ టీఎస్)లో కంపెనీ యొక్క మార్గదర్శక ప్రయత్నాలకు ఈ ముఖ్యమైన గుర్తింపుకి నిదర్శనం ఈ ఎంపిక అన్నారు. డ్రోన్ సిస్టమ్ డిజైన్ మ్యానుఫ్యాక్చరింగ్ అలాగే డ్రోన్-ఎనేబుల్డ్ టెక్నాలజీ సర్వీసెస్‌లో అగ్రగామిగా నిలవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాహసోపేతమైన ప్రగతిని సాధిస్తోందని, వ్యవసాయం నుండి రక్షణ, లాజిస్టిక్స్, అర్బన్ మొబిలిటీ వరకు ఉన్న రంగాలకు దోహదం చేస్తూ డ్రోన్ ఆవిష్కరణ ఉత్పత్తికి భారతదేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చాలనే భారత ప్రభుత్వ దార్శనికతతో ఈ చొరవ చాలా దగ్గరగా ఉందని చెప్పారు. విధాన సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా డ్రోన్ సాంకేతికతను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెబుతుందని, ఐఓ టెక్ వరల్డ్ ఏవిగేషన్ యొక్క షార్ట్‌లిస్టింగ్ పరిశ్రమల అంతటా డ్రోన్ స్వీకరణ, ఆవిష్కరణలను వేగవంతం చేయాలనే కంపెనీ దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు. డ్రోన్ టెక్నాలజీలో అగ్రగామిగా, కంపెనీ ఆంధ్రప్రదేశ్ భారతదేశం మొత్తానికి స్థిరమైన, ముందుకు ఆలోచించే డ్రోన్ విధానాన్ని రూపొందించడంలో తన నైపుణ్యాన్ని అందించడానికి ఎదురుచూస్తోందని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



పామర్రు అక్టోబర్ 27 మేజర్ న్యూస్ : పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం గోపువాని పాలెం రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి సేకరించిన వివరాల ప్రకారం సాయిపురం గ్రామానికి చెందిన కృత్తివెంటి శ్రీనివాసరావు (51), గోపువాని పాలెం అడ్డ రోడ్డు వద్ద మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారి పై రోడ్డు దాటుతుండగా మోటార్ సైకిల్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు అతన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో కిందపడిన వెంకటేశ్వరరావుకు రోడ్డు దెబ్బ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన వారు గుడ్లవల్లేరు మండలానికి చెందిన వ్యక్తులుగా పోలీసు గుర్తించారు. సమాచారం అందుకున్న పమిడిముక్కల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై బి. శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



కంచికచర్ల అక్టోబర్ 27 మేజర్ న్యూస్ : పరిటాల శివారు దొనబండ వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది పోలీసు వారు తెలిపిన సమాచారం మేరకు హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వెళ్ళు చున్న ఏపీ 39 ఆర్ 6809 నెంబరు గల ఇన్నోవా కారు ను దొనబండ క్రషర్ రోడ్డు లో నుండి వస్తున్న ఏపీ16 టీఎస్ 8602 టిప్పర్ వెనుక నుండి ఢీకొనగా ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో కారులో ఉన్న కనుమూరి శివ రావు అను వ్యక్తికి, ఇంకొకరికి గాయాలైనట్లు తెలిసింది.వారిని చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రి కి తరలించారు.

# గంగానమ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





పామర్రు అక్టోబర్ 27 మేజర్ న్యూస్ : పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన గంగానమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యేకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. దేవాలయంలో పూజల అనంతరం ఎమ్మెల్యేను గ్రామస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వీరపనేని శివరాం, లుక్కా రేణుకారావు, కోటి బాబు, ఉప్పులూరి గోపాలకృష్ణ, చింతపల్లి వెంకటేశ్వరరావు ఏమినేని వెంకటేశ్వరరావు లతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

IDBI BANK

## ఐడిబిఐ బ్యాంక్ లాభాల్లో 39% వృద్ధి

విజయవాడ మేజర్ న్యూస్ : ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం ఆర్థిక ఫలితాలను ఐడిబిఐ బ్యాంక్ ప్రకటించింది. ఈ త్రైమాసికానికి నికర లాభం రూ. 1,868 కోట్లుగా ఉండగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 39 శాతం వృద్ధిని నమోదు చేసింది. నిర్వహణ లాభం 45 శాతం వృద్ధితో రూ. 3,006 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ మార్జిన్ 4.87 శాతం నమోదు కాగా, నికర వడ్డీ ఆదాయం 26 శాతం వృద్ధితో రూ. 3,875 కోట్లకు చేరుకుంది. అదే విధంగా క్యూ2-2024కి 4.22 శాతంతో పోలిస్తే క్యూ2-2025కి డిపాజిట్ ధర 4.66 శాతంగా ఉంది. అదే విధంగా క్యూ2-2024లో రూ. 3,066 కోట్ల నుంచి నికర వడ్డీ ఆదాయం క్యూ2-2025లో 26 శాతం మెరుగుపడి రూ. 3,875 కోట్లకు చేరుకుంది. నికర ఎన్‌పీఏ నిష్పత్తి సెప్టెంబరు 30, 2023 నాటికి 0.39 శాతం నుంచి సెప్టెంబరు 30, 2024 నాటికి 0.20 శాతానికి మెరుగుపడింది. అలాగే పీసీఆర్ 99.42 శాతం ఏడాది నుంచి ఏడాదికి మెరుగుపడి 32 బీపీఎస్ పాయింట్లకు చేరుకుంది.

## సోనీ ఇండియా నుంచి డబ్ల్యుఎఫ్-ఎల్910 వైర్‌లెస్ ఇయర్‌బడ్స్

విజయవాడ మేజర్ న్యూస్ : వినూత్న లింక్‌బడ్స్ సిరీస్, డబ్ల్యుఎఫ్-ఎల్910 (లింక్‌బడ్స్ ఓపెన్) వైర్‌లెస్ ఇయర్‌బడ్స్‌కు తాజా జోడింపును విడుదల చేస్తున్నట్లు సోనీ ఇండియా వెల్లడించింది. సౌలభ్యం, కనెక్టివిటీ, అత్యుత్తమ శబ్ద నాణ్యతను కోరుకునే వినియోగదారుల కోసం ఈ ఇయర్‌బడ్‌లు అత్యాధునిక సాంకేతికత, ఆకర్షణీయమైన డిజైన్‌తో కలిసి లీనమయ్యే సహజమైన ఆడియో అనుభవాన్ని అందిస్తాయి. డబ్ల్యుఎఫ్-ఎల్910 వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లు తేలికపాటి, కాంపాక్ట్ డిజైన్, కొత్తగా అభివృద్ధి చేయబడిన ఎయిర్ ఫిట్టింగ్ సపోర్టర్‌లతో జత చేయబడింది. లింక్‌బడ్స్ ఓపెన్ చెవిలో సౌకర్యవంతంగా సరిపోయే రీతిలో ఉండటమే కాకుండా, ఐపీఎక్స్4 వాటర్ రెసిస్టెంట్ రేటింగ్‌కు మద్దతు ఇస్తుంది.

## అవనిగడ్డలో జిల్లా కోర్టు డివిజన్ బెంచ్

అవనిగడ్డ మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన అవనిగడ్డలో జిల్లా కోర్టు బెంచ్ ఏర్పాటుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. అవనిగడ్డ న్యాయవాదుల సంఘం కృషితో ఈ బెంచ్ ఏర్పాటుకు అనుమతులు రావడంతో ఇకపై జిల్లా కేంద్రమైన మచిలీపట్నంకు కక్షి దారులు వెళ్ళవలసిన అవసరం ఉండదు. ఈ మేరకు కోర్టు ప్రారంభానికి హైకోర్టు న్యాయమూర్తుల అనుమతించడంతో కోర్టు ప్రారంభానికి అవసరమైన తేదీలు త్వరలో ప్రకటించవలసి ఉంది ఇప్పటికే అవనిగడ్డలో సబ్ కోర్టు ఏర్పాటు ఉన్నందున జిల్లా డివిజన్ బెంచ్‌కు అనుమంతులు లభించాయి. సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం డిఎస్పి ఏర్పాటు చేసి ఉన్నందున సబ్ డివిజనల్ రెవెన్యూ కార్యాలయం కూడా ఏర్పాటు చేసినట్లయితే తీర ప్రాంత వాసులకు న్యాయం చేసినట్లే అవుతుందని ఆ దిశగా నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అడుగులు వేస్తారని నియోజకవర్గ ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

## జనసేన పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు

**పార్టీలోకి ఆహ్వానించిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను**



జగ్గయ్యపేట,అక్టోబర్ 27, మేజర్ న్యూస్ : పట్టణంలో జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సమక్షంలో జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన పెనుగంచిప్రోలు మాజీ సహకార సొసైటీ చైర్మన్ నల్లపునేని వెంకట నారాయణ, నందిగామ మండలం గోళ్ళముడి మాజీ సహకార సొసైటీ చైర్మన్ కొల్లూరి ఉమామహేశ్వరరావు, పోచంపల్లి గ్రామానికి చెందిన మండల ఎస్సి సెల్ నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి జగ్గయ్యపేట నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాల వీరయ్య చౌదరి, న్యాయవాది సామినేని రాము తదితరులు పాల్గొన్నారు.



## నూతన వస్త్రాలంకరణ వేడుకలలో ఎమ్మెల్యే వసంత

**జి కొండూరు మేజర్ న్యూస్ :** చిన్నారుల నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సతీమణి శిరీష పాల్గొన్నారు. నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోట వీరబాబు మనుమడు, మనుమరాలు వస్త్రాలంకరణ వేడుకలు నందిగామలోని కమ్మవారి కల్యాణ మండపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నన్నపనేని మేఘనాథ్, గౌరి దంపతులు కుమార్తె, నన్నపనేని కార్తిక శోభ, కుమారుడు నన్నపనేని కార్తికేయ శోభన్ నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు, ఆయన సతీమణి శిరీష పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. నందిగామ ఏఎంసీ మాజీ చైర్మన్ కోట వీరబాబు కి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గీతాంజలి హై స్కూల్‌లో చెకుముకి సైన్స్ సంబరాలు



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** విద్యార్థులలో సృజనాత్మకతను ఆలోచనా త్మకతను పెంపొందించడమే చెకుముకి సైన్స్ సంబరాల ముఖ్య ఉద్దేశం అనిబి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. పాఠశాల స్థాయి నుండి పోటీ తత్వాన్ని పెంచడం విద్యార్థులలో విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి కలిగించడం విద్యార్థులలో జిజ్ఞాసను, ఆవిష్కరణను,, సమాజంపై అవగాహన పెంచడం చెకుముకి సైన్స్ సంబరాలు ముఖ్య ఉద్దేశమని సైన్స్ సంబరాల వేదికను గీతాంజలి స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇలాంటి వేదికలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని, ఉన్నత స్థితి పొందాలని నాగేశ్వరరెడ్డి కోరారు. అనంతరం రాష్ట్రస్థాయికి ఎంపికైన అంబేద్కర్ గురుకులం కృష్ణారావు పాలెం విద్యార్థులకు నాగేశ్వ రెడ్డి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి హై స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలను సారం శనివారం ఉత్సాహంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారుమైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ కార్యాలయంలో కార్యాలయం ఇన్చార్జి నాగ మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని చంద్రబాబు నగర్ రింగ్ దగ్గర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు సరుకులు, దుప్పట్లను పంపిణీ



**చల్లపల్లి, అక్టోబరు 27, మేజర్ న్యూస్:** పురిటీగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆదివారం సహాయాన్ని అందచేశారు. 100 మంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు రూ.1.20 లక్షల విలువైన నిత్యావసర సరుకులు, దుప్పట్లను ఐవీఎం సురేష్ మాతృమూర్తి విజయ చేతులమీదుగా పంపిణీ చేశారు. పురిటిగడ్డ ఐవీఎం హోమ్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఐవీఎం డైరెక్టర్ వేములపల్లి సురేష్ రోజ దంపతులు, సోఫి తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు 250 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు.

# ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన



**చల్లపల్లి, అక్టోబరు 27 మేజర్ న్యూస్ :** క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చల్లపల్లి పడమరవీధిలోని శ్రీరామలింగ చౌడేశ్వరీ అమ్మవారి కళ్యాణమండపంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల, ఎల్వి.ప్రసాద్ నేత్రవైద్య విజ్ఞాన సంస్థ గూడవల్లి శాఖ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించగా శిబిరంలో సుమారు 500 మందికి వైద్యసేవలందించారు. శిబిరాన్ని క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహాయ కార్యదర్శి బి.సుజాత, కోశాధికారి డి.శైలజ, సభ్యులు జి. రష్మి, లీలా, ఎస్.పద్మలు పర్యవేక్షించారు. వైద్యశిబిరానికి శ్రీవిఘ్నేశ్వర వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు యడ్ల నారాయణరావు, మేనేజర్ బళ్లా జయప్రకాషు ఏర్పాట్లు చేశారు. పిన్నమనేని సిద్ధార్థ వైద్యకళాశాల వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మాధవ్, డాక్టర్ కృష్ణతేజ రెడ్డి, డాక్టర్ శాంతి, డాక్టర్ వెంకటేశ్వర రెడ్డిలు వైద్యసేవలందించగా, ఉచితంగ మందులు పంపిణీ చేశారు. గూడవల్లి ఎల్వి.ప్రసాద్ వైద్యవిజ్ఞాన సంస్థ కోఆర్డినేటర్ వై.వెంకట్ ఆధ్వర్యంలో వైద్యబృందం 250 మందిని పరీక్షించి 160 మందికి కళ్లజోళ్లు అవసరమనీ, 52 మందికి ఐఓఎల్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు.

వీరికి ఉచితంగా కళ్లజోళ్లు అందించటంతోపాటు, ఆపరేషన్లు సైతం ఉచితంగా క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతోనే జరుగుతాయని ఆ సంస్థ ప్రతినిధులు సుజాత, శైలజ, రష్మిలు తెలిపారు. గత కొన్నేళ్లుగా చేనేత కార్మికులు ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటుచేస్తున్నట్లు వారు వివరించారు. మెడికల్ కళాశాల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు స్వామి, నవీన్ తదితరులు శిబిరంలో సహకారం అందించారు.



## నాల్గవ తరగతి ఉద్యోగుల న్యాయమైన సమస్యలపై సుదీర్ఘ చర్చ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అమరావతి రాష్ట్ర సంఘం ఎగ్జిక్యూటివ్ సమావేశం ఆదివారం మచిలీపట్నంలో జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించారు. ఎస్ నాగమల్లేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షతన సమావేశమై నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ముఖ్యంగా పిఆర్సి అమలు, ఉద్యోగులకు న్యాయపరంగా అందవలసిన బాకాయలు తదితర అంశాలు చర్చకు వచ్చాయి ఈ సమావేశమునకు ఏపీజేఏసీ అమరావతి చైర్మన్, రెవెన్యూ ఉద్యోగ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులైన బొప్పరాజు వెంకటేశ్వర్లు,, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్లయ్య, మచిలీపట్నం రెవెన్యూ సంఘం జిల్లా కార్యదర్శి శ్యామ్, రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి తోట చెన్నప్ప, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఎస్ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కోశాధికారి శ్రీనివాసులు రాష్ట్ర ప్రచార కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,, కృష్ణాజిల్లా అధ్యక్షులు కే ఎస్ ఎస్ ఎన్ ఎం వి ఆర్ వి ప్రసాద్,, పలువూరు ఉద్యోగ సంఘ నేతలు పాల్గొన్నారు.

## సుభానీకి రాంకీ ఫౌండేషన్ లక్షన్నర ఆర్థికసాయం



**చల్లపల్లి, అక్టోబరు 27 మేజర్ న్యూస్ :** కిడ్నీలు దెబ్బతిని డయాలసిస్ చేయించుకుంటున్న చల్లపల్లికి చెందిన అబ్దుల్ సుభానీకి హైదరాబాద్ రాంకీ ఫౌండేషన్ లక్షన్నర రూపాయల ఆర్థికసాయాన్ని అందించింది. చల్లపల్లి రాజా కళాశాల పూర్వవిద్యార్థి చాట్రగడ్డ మహేంద్ర రాంకీ ఫౌండేషన్లో సీఎస్ఆర్ మేనేజర్ పనిచేస్తుండటంతో సుభానీ పరిస్థితిని సంస్థ దృష్టికి తీసుకువెళ్లటంతో ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.వి.రామిరెడ్డి బాధితునికి ఆర్థికసాయం అందించేందుకు లక్షన్నర మంజూరుచేశారు. ఈ సహాయాన్ని చల్లపల్లి రాజా కళాశాల పూర్వవిద్యార్థుల అసోసియేషన్ ద్వారా ఆదివారం ఉదయం సుభానీకి అందచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపకులు టి.సాంబశివ రావు, అధ్యక్ష కార్యదర్శులు జి. అశ్వినీకుమార్, బీడీఆర్, ఎన్ఎల్.బ్రహ్మేంద్ర, ఎండిఎకె. జిలానీ, అబ్దుల్ జిలానీ, యండూరి చరణ్ పాల్గొన్నారు.

## పెదపారుపూడిలో హాస్టల్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**పామర్రు అక్టోబర్ 27 మేజర్ న్యూస్ :** డపామర్రు నియోజకవర్గం పరిధిలోని పెదపారుపూడిలో గల బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలో ఉంటున్న పాఠశాల, కళాశాల విద్యార్థులతో వేర్వేరుగా కొద్దిసేపు ముచ్చటించారు. అక్కడ ఉన్న వసతుల గురించి, విద్యార్థులకు అందుతున్న ఆహారం, ఇతర సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సానుకూలంగా స్పందించి అన్ని బాగున్నాయని చెప్పడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి బి వెంకటేశ్వరావు, సిబ్బందిని అభినందించి మరింత బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎండిఓ టి. సీతామహాలక్ష్మి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు అక్టోబర్ 27 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గం పరిధిలోని పమిడిముక్కల మండలం పమిడిముక్కల గ్రామంలో గుర్విందపల్లి కాకబ్బాయి కుమార్తె వివాహ వేడుకలో ఆదివారం స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేమ్స్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు అక్టోబర్ 27 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం శ్రీరంగపురం గ్రామంలో తోడేటి జేమ్స్ భార్య ఇటీవల మృతి చెందగా స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మృతికి గల కారణాలు తెలుసుకున్న ఆయన మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించుకోవాలని నియోజకవర్గ యువ నాయకులు శీలం అశ్విన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో టీడీపీ జనసేన బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రత్యేక శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తన ఎమ్మెల్సీ ఓటు నమోదు దరఖాస్తును టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావుకు అందించారు. ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి కూటమి బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెనాలి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు, రాష్ట్ర మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) గెలుపు కోసం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కూటమి నాయకుల సంపూర్ణ సహకారాలతో విస్తృత కృషి చేస్తున్నట్లు కొల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు శిబిరాల నిర్వహణతో పాటు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు, కళాశాలలు కార్యాలయాలను సందర్శించి పట్టభద్రుల నుంచి ఓట్ల నమోదు దరఖాస్తులు సేకరించి అధికారులకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండి కనకదుర్గ, టీడీపీ సీనియర్ నాయకులు కొల్లూరి వాసు, బచ్చు రఘునాథ్, కే.చంద్రశేఖర్, ఆసుపత్రి కమిటీ సభ్యురాలు బచ్చు కృష్ణకుమారి, బీజేపీ నాయకుడు శోభిల ఏడుకొండలు, గుడివాక నరహరి, తండు గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవం

### నూరాని మసీదు కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం



**నందిగామ, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ :** పట్టణం రమణ కాలనీ లో నూరాని మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గార్మి షరీఫ్ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది ముస్లిం మత గురువులతో ప్రార్థనలు నిర్వహించారు. గురువులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు న్యాయబద్ధమైన జీవితం గడపాలని, ప్రపంచ శాంతి కోసం పాటుపడాలని,కులమత బేధాలు మరిచి అందరి బాగు కోరుకోవాలన్నారు.అనంతరం నూరాని మసీదు ముతవల్లి షేక్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి గ్యార్మీ షరీఫ్ పండుగను జరుపుకొని ప్రార్థనలు, గౌసేపాక్ జెండా ఊరేగింపు నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా భారీ అన్నదానం నిర్వహించామని ఈ కార్యక్రమంలో 1500 మంది పాల్గున్నారని, ఈ విందు కార్యక్రమానికి హిందూ ముస్లిం సోదర, సోదరీమణులు పిల్లలు, పెద్దలు వచ్చి జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు,హిందూ ముస్లిం సోదరులు, నూరాని మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెండో రోజు సభ్యత నమోదులో టీడీపీ నాయకులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగినపూడి తవసిపూడి అరిసేపల్లి గ్రామాలలో రెండో రోజు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ లంకె శేషగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ రాజకీయాల కోసమే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పని చేస్తుందని, అందులో భాగంగానే దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీ తీసు కోలేని నిర్ణయంతో కష్టపడిన కార్యకర్త కుటుంబాలను ఆదుకోవడం కోసం రూ.100 లతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రతి టీడీపీ కార్యకర్త విధిగా 100 రూపాయలతో కట్టి సభ్యత్వం నమోదు చేసుకుంటే 5 లక్షల రూపాయల భీమా వర్తిస్తుందని, అలాగే మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు తెలుగుదేశం పార్టీ ఇచ్చేలా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో ఆలోచించి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపాటి సుబ్రహ్మణ్యం,మెండు భాను మూర్తి, శ్రీపతి నాంచారయ్య, అమ్మిరెడ్డి శివయ్య,చండిగ పాండురంగారావు, చండీగ ఉపేంద్ర, రామదేను వేణు, వివిధ హోదాలలో ఉన్న గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లంకమ్మకు ఘటం బిందె మొక్కుబడులు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ వాసులు భక్తితో కొలిచే గ్రామ దేవత శ్రీ లంకమ్మ అమ్మవారి కి భక్తులు ఘటం బిందె మొక్కుబడులను తీర్చుకుంటున్నారు. వివాహాది శుభకార్యాలతో పాటు ప్రత్యేక పరిస్థితులలో కూడా అమ్మవారికి మొక్కుబడులు సమర్పించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో నూతన వధూవరులు మొక్కుబడులు చెల్లించుకోవటం పరిపాటి. ఆదివారం అంకమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో ఒకే కుటుంబం నుంచి ఆరుగురు ఘటం బిందెలు మొక్కుబడిని చెల్లించుకోవడానికి డప్పు వాయిద్యాలతో పురవీధులలో భారీ ఊరేగింపుతో తరలివచ్చారు. దీంతో అమ్మవారి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. లంకమ్మ అమ్మవారికి దశాబ్దాల కాలంగా ఆనవాయితీగా వస్తున్న ఆచారాన్ని పాటిస్తూ డప్పుల వాయిద్యాల నడుమ చిందులు వేసుకుంటూ భక్తులు ఘటం బిందెల రూపంలో మొక్కుబడులు చెల్లించుకున్నారు.



## శ్రీ స్వామి వారికి వెండి నాగ పడగ అందజేత

**కోడూరు, మేజర్ న్యూస్ :** మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పెదన వాస్తవ్యులు పేరిశెట్టి నిరంజనరావు అనంత లక్ష్మీ కుటుంబ సభ్యులు 2కేజీల 110 గ్రాముల వెండి నాగ పడగను శ్రీ స్వామి వారికి భక్తితో ఆలయ ఉపకమిషనర్, కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకి అందజేశారు. దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకలో జడ్పీటీసీ యాద రెడ్డి



**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామానికి చెందిన యార్లగడ్డ ఓంకార్ కుమార్తె,కుమారుడు నూతన వస్త్ర అలంకరణలో జడ్పీటీసీ యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు. ఆయన పాటు వైసీపీ మండల కన్వీనర్ పరిసే మాధవరావు, గుడిపల్లి వీరబాబు, పెద్ది మస్తాన్, రామకృష్ణ నాయకులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

### నూతన వస్త్రాలంకరణ వేడుకలో జనసేన నేతలు



నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న జనసేన నేతలు కోడూరు గ్రామానికి చెందిన యార్లగడ్డ ఓంకార్ కుమార్తె, కుమారుడు నూతన వస్త్ర అలంకరణలో కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు. చిన్నారులను ఆశీర్వదించారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు,మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, బెల్లంకొండ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన జనసేన నేతలు



**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన బండే శేషగిరిరావును కోడూరు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పార్టీ నేతలు సిద్దినేని అశోక్ నాయుడు, పూత బోయన లక్ష్మణరావు, అప్పికట్ల వినోద్, చందు రామాంజనేయులు,కోట అనిల్, అప్పికట్ల రాంబాబు, షేక్ అలీ, మేడూరు చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థాన ఘాట్ రోడ్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, అక్టోబర్ 27, మేజర్ న్యూస్ :** మండలంలో వేదాద్రి గ్రామంలో పావన కృష్ణా నది తీరమున పంచనరసింహ క్షేత్రం శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి వారి కొండపై నెలకొనియున్న స్వయంభూ శ్రీ జ్వాల నరసింహ స్వామి వారి సన్నిధికి వెళ్ళుటకు భక్తుల సౌకర్యార్థం దాత డాక్టర్ యు. శ్రీహరిచే ఏర్పాటు చేయబడిన ఘాట్ రోడ్డు వెంబడి ప్లానిటేషన్లో భాగంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), డాక్టర్ యు.శ్రీహరి కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వేదాద్రి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి



### దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి

### జగ్గయ్యపేట సీఐ పి వెంకటేశ్వర్లు

**జగ్గయ్యపేట,అక్టోబర్ 27, మేజర్ న్యూస్ :** పట్టణంలో అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ పి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకం గా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# ఘనంగా కోట, నన్నపనేని నూతన వస్త్ర బహూకరణ వేడుక



**నందిగామ, అక్టోబర్ 27, మేజర్ న్యూస్:** పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపం నందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబు మనుమడు, మనుమరాలి నూతన వస్త్ర బహుకరణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ . కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరావు , వసంత నాగేశ్వరరావు, నెట్టెం రఘురాం, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, వసంత కృష్ణ ప్రసాద్, శ్రీరామ్ తాతయ్య, మాజీ జెడ్పిటిసి గద్దె అనురాధ, వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఆదివారం నాడు నందిగామ పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపం నందు జరిగిన వేడుకలో స్థానిక నేతలతో కలిసి పాల్గొని నన్నపనేని మేఘనాథ్ గౌరీ దంపతుల కుమారుడు కుమార్తె చిరంజీవి నన్నపనేని కార్తీక్ శోభ లకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటూ మోసం చేసిన మాజీ యూనియన్ బ్యాంక్ మేనేజర్



### బాధిత మహిళలకు న్యాయం జరగాలని ఆందోళన చేపట్టిన దళిత సంఘాలు

**నూజివీడు, మేజర్ న్యూస్:** బ్యాంకు వేలంపాటలో బంగారం తక్కువ ధరకు ఇప్పిస్తానన్న ఒక మాజీ యూనియన్ బ్యాంకు ఉద్యోగిని మాయ మాటల వలలో పడి మోసపోయిన ఇద్దరు దళిత మహిళలు దళిత సంఘాలతో కలసి ఆందోళన చేపట్టారు. నూజివీడు మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ఒక మాజీ యూనియన్ బ్యాంకు మహిళా మేనేజరు దావులూరి పద్మావతి గతంలో బాపులపాడు మండలంలోని యూనియన్ బ్యాంకులో పనిచేసేటపుడు ఖాతాదారులైన దళిత మహిళలకు బంగారం వేలంపాట వేస్తున్నారని, ఆ బంగారాన్ని మీకు తక్కువ ధరకు ఇప్పిస్తాన్ని మాయమాటలు చెప్పి వారి వద్ద నుండి విడతల వారిగా నగదు తీసుకున్నట్లు బాధిత మహిళ వరలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనతో పాటు మరో ఇద్దరి వద్ద నగదు తీసుకున్న తరువాత బంగారం గురించి అడుగుతుంటే అదిగో ఇప్పిస్తాను ఇదిగో ఇప్పిస్తాను అంటూ కాలయాపన చేయడంతో ఆమెను బ్యాంకులో నిలదీయడంతో మమ్ములను బయటకు గెంటివేసిందని తెలిపారు. తమకు న్యాయం చేయమని దళిత సంఘాలను ఆశ్రయించామని వారి మద్దతుతో నిరసనకు దిగినట్లు బాధిత మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలు విజయకుమారి మాట్లాడుతూ మాజీ యూనియన్ బ్యాంక్ మేనేజరు దావులూరి ప్రభావతి ఇద్దరు దళిత మహిళలకు తక్కువ ధరకు వేలంపాటలో బంగారాన్ని ఇప్పిస్తాన్ని మాయమాటలు చెప్పి రూ. 4,50,000 లు తీసుకుని బంగారం ఇవ్వకుండా, అడిగితే దుర్భాలడుతూ బయటకు గెంటివేసిందన్నారు. అంతే కాకుండా దావులూరి ప్రభావతికి జనసేన నాయకురాలు రావి సౌజన్య అండగా ఉండి బాధితులకు అన్యాయం చేస్తున్నారని ఆమె తప్పుపట్టారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకొని సౌజన్య పై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని, మాజీ యూనియన్ బ్యాంక్ మేనేజరు దావులూరి ప్రభావతి చేతిలో మోసపోయిన ఇద్దరు మహిళలకు న్యాయం చేయాలంటూ ఆమె డిమాండు చేశారు. బాధిత మహిళలకు న్యాయం జరగని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని విజయకుమారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 200 మంది దళిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## బాణాసంచా అమ్మకాలకు అనుమతి తప్పనిసరి

### దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి



**ఎస్ ఐ బి రాజు**

**కంచికచర్ల అక్టోబర్ 27 మేజర్ న్యూస్ :** ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దీపావళి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై బి.రాజు ఆకాంక్షించారు. అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో, మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోయినా, విక్రయాలు జరిపిన పేలుడు పదార్థాల చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పా టు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, ముని సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

## మోపిదేవి దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు



**కోడూరు, మేజర్ న్యూస్ :** మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానములో నవంబర్ 5 మంగళవారం నాగుల చవితి, 15న శుక్రవారం సాయంత్రం 7 గంటలకు జ్వాలాతోరణం, నవంబర్ 29 శుక్రవారం లక్షబిల్వార్చన కార్యకమంలు జరుగును. వీటికి సంబంధించిన కరపత్రమును అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా విడుదల చేయడమైనది. ఈ కార్య క్రమంలో ఆలయ ఉపకమీషనర్, కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబద్ధతగల నాయకుడు 'చెరుకూరి'



**గంపలగూడెం, అక్టోబర్ 27, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా సేవకుడు, నిబద్ధతగల నాయకుడు చెరుకూరి రాజేశ్వర రావు అని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి అన్నారు. తెలుగు దేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు గంపలగూడెంలోని గాంధీ సెంటర్, తోటమూల, ఊటుకూరు గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. తెదేపా అధిష్ఠానానికి అనుకూలంగా ఉండడమే కాకుండా, పార్టీ క్యాడర్ ను కలుపుకొనిపోయే నిబద్ధతగల నాయకుడు చెరుకూరి రాజేశ్వరరావు అని వీరారెడ్డి తెలిపారు. గంపలగూడెం మండలంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలను సమన్వయం చేయడంలో రాజేశ్వరరావు ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఎప్పుడు చిరునవ్వుతో నలుగురిని నవ్విస్తూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే వ్యక్తిత్వం, ప్రజాసేవ కోసం పరితపించే మనస్తత్వం రాజేశ్వరరావు సొంతమని, ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను అనే భరోసా కల్పించడంలో రాజేశ్వరరావు ది అంద వేసిన చేయి అని వీరారెడ్డి వెల్లడించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాజేశ్వరరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిరిశాల వెంకట కృష్ణారావు, వేముల బాలయ్య, కాజా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సోషల్ మీడియా బలోపేతానికి కృషి



జగనన్నని సీఎం చేసుకోవడం లక్ష్యంగా సోషల్ మీడియా సైనికులు పనిచేయాలి

రాబోయే రోజుల్లో వైఎస్సార్ సీపీ సోషల్ మీడియాదే కీలక పాత్ర

నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న విజ్ఞాన్ స్కూల్‌లో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సోషల్ మీడియా సమావేశంలో నియోజవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పడిగపాటి చైతన్య రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ సోషల్ మీడియా సైనికులు పాత్ర మరవ లేనిదని, నేడు రాష్ట్రంలో టిడిపి దుష్ట చతుష్టయం,పచ్చ మీడియా దుష్ప్రచారాన్ని వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా సభ్యులే తిప్పి కొట్టాలని అన్నారు, టిడిపి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా కప్పిపుచ్చుకునే క్రమంలో వాస్తవాలను సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా సోల్జర్స్ కు నేను అండగా ఉంటానని, మీ మీద తప్పుడు కేసులు పెట్టిన మీకు న్యాయం జరిగే వరకూ మీ వెంట నేనుంటానని, ఇంటూరి చిన్నాయన,నేనైనా ఇద్దరం మీకోసం మేము పోరాడతామని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కైనా తిరుగులేని శక్తి అవుతుందని, రాబోయే రోజుల్లో తప్పకుండా గెలుస్తామని, మీరందరూ కలిసికట్టుగా పనిచేసి మన పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి భాగస్వామ్యం అవ్వాలని కోరారు. అలాగే దీపావళి తర్వాత జగ్గయ్యపేట పట్టణంలో పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం జరుగుతుందని ఈ ప్రారంభోత్సవాన్ని మన వైయస్సార్ కుటుంబసభ్యులు, నాయకులు కార్యకర్తలతో అంగరంగ వైభవంగా జరు పుకుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ హాఫీజున్నీసా – ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపుడి గాంధీ, వత్సవాయి జడ్పిటిసి ఏసుపోగు దేవమని, జగ్గయ్యపేటలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మ వారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, మాజీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామీలు, మాజీ సొసైటీ అధ్యక్షులు చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు,బద్దూ నాయక్, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సైనికులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ఇసుక అక్రమ వ్యాపారం చేస్తే కఠిన చర్యలు




**విజయవాడ, మేజర్ న్యూస్ :** వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక అక్రమ వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హెచ్చరించారు. ఆదివారం కాకాని నగర్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో మాట్లాడుతూ ... వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక తవ్వకాలు చేపట్టే ప్రాంతాల్లో చట్టాన్ని అమలు చేయాలని, చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు ప్రజలకు తక్కువ ధరకు ఇసుక ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇసుకపై సీనరేజ్, జీఎస్టీ రద్దు చేసిందన్నారు. స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. స్థానిక అవసరాలకు నదుల్లో ఇసుక సేకరించేవారు స్థానిక అధికారులకు సమాచారం అందించిన తరువాత మాత్రమే తవ్వకాలు జరపాల్సి ఉంటుందని సూచించారు. ఇసుక తీసుకెళ్లే వాహనాలపై ఉచిత ఇసుక పథకం బ్యానర్ ఉండాలన్నారు. బల్క్ బుకింగ్ ద్వారా ఇసుక కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కేసులు పెట్టడమే కాకుండా పీడీ యాక్టును ప్రయోగిస్తామన్నారు. ఇసుక రవాణాకు ఈ–ట్రాన్సిట్ ఫారం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇసుక రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్, ఉచిత ఇసుక బ్యానర్ ఉండాలన్నారు.

## అన్నా క్యాంటీన్‌కు రూ.లక్ష విరాళం ఎమ్మెల్యే గద్దెకు అందచేసిన దాతలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** పేదల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్ నిర్వహణ కోసం లక్ష రూపాయల విరాళం అందచేయడం అభినందనీమయని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. వజ్జే రవికుమార్, వజ్జే శ్రీదేవి మనువరాలు దోనేపూడి అశ్వని నూతన వస్త్రాలంకరణ వేడుక సందర్భంగా అన్నా క్యాంటీన్ నిర్వహణ నిధికి రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌కు ఆదివారం అందచేశారు. స్థానిక 24కే ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై అశ్వనీ ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్ నిర్వహణకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని చెప్పారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం మొత్తం కేవలం రూ. 15లకే అందచేస్తారని చెప్పారు. కేవలం ఐదు రూపాయలకే ఒక పూట పేదల ఆకలిని అన్నా క్యాంటీన్లు తీరుస్తున్నాయని చెప్పారు. అలాంటి మంచి కార్యక్రమానికి దాతలు సహాయం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన ఒక్క ప్రకటనకు స్పందించి మన రాష్ట్రం నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి దాతలు స్పందించి విరాళాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. విరాళం అందించిన దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి రంగారావు పాల్గొన్నారు.



పర్యాటక రంగంలో దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్‌ను

# అగ్రస్థానంలో నిలబెడతాం

**బ్రిడ్జి లంకలో ఫ్లోటింగ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మంత్రి**

**2025 ఏప్రిల్ నుంచి నూతన టూరిజం అభివృద్ధి కార్యక్రమాలు**

**పర్యటక శాఖ మంత్రి కందులు దుర్గేష్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సాంస్కృతిక రాజధాని కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతాన్ని, అందుతో పాటుగా రాష్ట్రంలో పర్యాటకం, సంస్కృతిని, సినిమాటోగ్రఫి రంగాలను సమ్మిళితం చేసి సమగ్ర అభివృద్ధిని సాధించే దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటో గ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం ఉదయం రాజమండ్రి వద్ద గోదావరి నదిలో బ్రిడ్జి లంక లో "ఆహ్వానం కిచెన్" ఫ్రాంచేజిస్ ఆధ్వర్యంలో ఫ్లోటింగ్ రెస్టారెంట్‌ను మంత్రి, ఇతర ప్రజా ప్రతినిధులు కలిసి ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మరింత గుర్తింపు కలుగ చేసేందుకు, త్వరలోనే హేవలాక్ బ్రిడ్జి సమీపంలోని గోదావరి తీరంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఆ క్రమంలో రానున్న గోదావరి పుష్కరాలు నేపథ్యంలో గోదావరి తీరాన్ని అందంగా తీర్చిదిద్దుతామని మంత్రి హామీ ఇచ్చారు. ఏదైనా ఒక ప్రాంతానికి పర్యాటకులు వస్తే కనీసం స రెండు మూడు రోజుల పాటు ఉండేలా వసతులు కల్పిస్తామని, అందుకు ప్రభుత్వ ప్రవేటు భాగస్వామ్యం తో అడుగులు వేయడం జరుగు తుందన్నారు. ఒక లక్ష రూపాయల పెట్టుబడి తో టూరిజం సర్క్యూట్ ల కనీసం 8 నుంచి 10 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సత్ఫలితాలు సాధిస్తామని మంత్రి వెల్లడించారు. కేబినెట్ సబ్ కమిటీ లోని దేవదాయ శాఖ, అటవీశాఖ, వైద్య, పర్యాటక శాఖలతో కలిసి రాష్ట్రంలో ఎకో, అడ్వేంచర్, వెల్‌నెస్, టెంపుల్ టూరిజంలను అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అందాలొలికే గోదావరి లో బ్రిడ్జి లంక లో ఫ్లోటింగ్ రెస్టారెంట్ ను ప్రారంభించడం పర్యాటకులకు మధురానుభూతిని కలిగిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఒక వైపు అందమైన గోదావరి నది, మరోవైపు నర్సరీలు ఆ మధ్యన ఫ్లోటింగ్ రెస్టారెంట్ లో భోజనం చేయడం ప్రతి ఒక్కరూ మధురానుభూతి ని కలుగ చేస్తుందని మంత్రి తెలిపారు. ఎటువంటి అసాంఘిక కార్యకలపాలకు తావులేకుండా చూడాలన్నారు. ఆహ్వానం కిచెన్ ఫ్రాంచేజీస్ దేశీయంగా మహానగరాల్లో ఒక ప్రత్యేక గుర్తింపును కలిగి ఉందని, ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ఫ్లోటింగ్ రెస్టారెంట్ విజయవంతంగా కొనసాగాలన్నారు. నిబంధనలు పాటించి పది కాలాల పాటు విజయవంతంగా నిర్వహించడంలో నిబద్ధతతో ఉండాలని మంత్రి నిర్వాహకులకి శుభాశీస్సులు అందజేశారు. రాబోయే ఐదేళ్ల కాలానికి పర్యాటక రంగంలో అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. కేరళ కంటే అందమైన ప్రదేశాలు ఉన్న ఆంధ్రప్రదేశ్లో పర్యాటక రంగం అభివృద్ధి చెందకపోవడం శోచనీయమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఉన్న సహజమైన ప్రకృతి అందాలతో ఇతర రాష్ట్రాలకన్నా పర్యాటకాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి తద్వారా ఆదాయం పెంపొందించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో పర్యటక రంగాన్ని పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు హయంలో పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా రావడం శుభ పరిణామమని పేర్కొన్న మంత్రి దుర్గేష్ రాష్ట్రానికి తద్వారా పర్యాటక రంగంలో విస్తృతంగా పెట్టుబడులు వస్తా యన్న ఆశాభావం ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అభి ప్రాయపడ్డారు. పిపిపి విధానంలో పర్యాటక రంగాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, టూరిజం బోర్డ్, అధికారులు అంద రం ఐకమత్యంగా పనిచేసి టూరిజంను అభివృద్ధి చేస్తామని మంత్రి ఉద్ఘా టించారు. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెరిగే కొద్దీ ఉపాధి కూడా అంతకి పదింతలు స్థాయిలో పెరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని అవకాశాలు ఇక్కడ ఉన్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం జరిగి చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని కాంక్షించారు. చిత్ర పరిశ్రమకు విశాఖపట్నం అన్ని విధాల అనుకూల ప్రాంతమని తెలుపుతూ స్టూడియోల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# ఇంటి దొంగతనాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్.టి.ఆర్. వెటర్నరీ కలని పార్క్‌లో పార్క్ కు వచ్చే వాకర్స్, పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి, దొంగతనాలు ఏవిధంగా జరుగుతాయి, నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, పోలీస్ కమీషనర్ ప్రవేశపెట్టిన ఈ పహారా గురించి, సైబర్ క్రైమ్ నేరాలపై, డైయల్ 100, 112, ఎల్.హెచ్.ఎమ్.యస్ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి ఆదివారం తెల్లవారు జామున క్రైమ్. ఏ.డి.సి.పి. ఎం. రాజారావు, ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు, వారి సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైమ్. ఏ.డి.సి.పి. ఎం.రాజారావు సమావేశంలోని ప్రజలతో మాట్లాడుతూ..... ఊరు వెళ్ళే సమయంలో తప్పని సరిగా లోకల్ పోలీస్ వారికి సమాచారం అందించాలని, ఎల్.హెచ్.ఎమ్.యస్‌ను ఉపయోగించుకోవాలని, దీని వలన ఎవరైనా దొంగ ఇంటిలోనికి వస్తే వెంటనే అలారం మోగడంతోపాటు సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరి దొంగలను పట్టుకోవచ్చు, దొంగతనం జరగకుండా చూడవచ్చని, మీ దగ్గర ఉన్న విలువైన వస్తువులను లాకర్స్ లలో పెట్టుకోవాలని, పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా ఈ పహారా యాప్ ద్వారా బీటు పోలీస్ వారికి త్వరితగతిన సూచనలు అందించడానికి ఉపయోగపడుతుందని వివరించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ నేరాలు ఏవిధంగా జరుగుతాయి, సైబర్ నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, సైబర్ సిటిజన్ యాప్ ద్వారా ఏవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగి సైబర్ సిటిజన్ గా అవ్వాలనే విషయాలపై కూలకుషంగా వివరిం చారు. ఈ కార్యక్రమంలో క్రైమ్. ఏ.డి. సి.పి. ఎం.రాజారావు, ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు, కాలనీ ప్రెసిడెంట్ సుబ్బారావు, సెక్రటరీ నరసింహారావు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారికి శాసనసభ్యులు కృష్ణప్రసాదు దీవెనలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** చిన్నారి జన్మ దినోత్సవ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. జి.కొండూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుడిపూడి శివశంకర్ సోదరుని కుమార్తె జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గుడిపూడి గోపికృష్ణ, ప్రసన్న కుమారి కుమార్తె చిరంజీవి కుష్విక ప్రథమ జన్మదినోత్సవ వేడుకలతో పాటు మొక్కుబడులు తీర్చుకునే కార్యక్రమం వెల్వడం-మైలవరం మధ్యన గల పేరంటాలమ్మ అమ్మవారి సన్నిధిలో ఆదివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు చిన్నారి కుష్వికను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ మహాకూటమి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను చంద్రబాబు కచ్చితంగా నెరవేర్చుతారు



**ఎన్నికలలో చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతాం**

**రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటన**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సిడింబి అగ్రహారంలో ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశం గోపీచంద్ మాట్లాడుతూ పెట్టుబడుల సాధన కోసం అమెరికా వెళ్ళిన మంత్రి నారా లోకేష్ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలతో విస్తృత చర్చలు జరుపుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే విధంగా మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయంతో మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి,రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా యువత భవిష్యత్తు కోసం మంత్రి నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారు అన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఎటువంటి పరిశ్రమలు రాక యువతకు ఉద్యోగాలు లేక యువత భవిష్యత్తును జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాజ్యాంగ మూల సూత్రాలైన ప్రజల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తోందని, ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలన్న సమున్నత విలువలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిశ్రాంతంగా కష్టపడుతున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజులలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రం నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల నిధులను రాష్ట్రానికి తెప్పించారని, చెన్నై, హైదరాబాద్, ముంబై, బెంగుళూరు తదితర ప్రధాన నగరాలతో ప్రజా రాజధాని అమరావతికి కనెక్టివిటీ పెంచేలా రైల్వే మార్గాలను అనుసంధించడానికి సుమారు 2,500 కోట్ల రూపాయల నిధులను కేటాయించి తక్షణం పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకోవడం చంద్రబాబు సమర్థతను తెలియజేస్తోంది అన్నారు. పోలవరం ప్రాజెక్టు కి కేంద్రం ద్వారా సుమారు రూ 1,200 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించి ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తున్నారు అన్నారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా అవ్వ తాతల పెన్షన్లు పెంచి ఇస్తున్నారని, దీపావళి నుంచి అర్హత కలిగిన వారందరికీ మూడు గ్యాస్ బండలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, జనవరి నుంచి నూతన రేషన్ కార్డులు, అర్హులైన కొత్తవారికి పెన్షన్లు అమలు చేయడం కూడా జరుగుతుంది అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు గ్రామాలలో ఒకే రోజు 4,270 వేల కోట్ల రూపాయల తో సిమెంటు రోడ్లు వేయడం జరుగుతోందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది అన్నారు. సమర్థవంతమైన చంద్రబాబు నాయకత్వాన్ని గ్రహించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో కష్టపడుతున్నారన్నారు. నష్టపోయిన మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడమే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ల లక్ష్యం అన్నారు.గత వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను గత పాలకులు సర్వనాశనం చేశారని, నాశనం చేసిన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోంది అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, గంజాల రవికుమార్, కోమటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైస్ అవార్డుకు ఎంపికైన వీఎంసీ

**మున్సిపల్ మినిస్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మెప్మా వారి ఆధ్వర్యం లో జరగనున్న ప్రైస్ అవార్డ్ 2023-2024 ను అక్టోబర్ 29, 2024న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్ర రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అందుకొనున్నారు. కేంద్ర ప్రభుత్వం వారి దీన్ దయాల్ అంత్యోదయ యోజన - నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్‌లో భాగంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ పర్ఫామెన్స్ ఎంపికైన ప్రైస్ (పర్ఫామెన్స్ రికగ్నిషన్ ఫర్ యాక్సిస్ టు ఫైనాన్షియల్ ఇంక్లూషన్ అండ్ స్ట్రీట్ వెండార్స్ ఎంపవర్మెంట్) అవార్డు విజయవాడ నగర పాలక సంస్థ అందుకోనుంది. నేషనల్ అర్బన్ లివ్లీ హుడ్ మిషన్‌లో భాగంగా వీధివిక్రయదారులకు ఎక్కువ శాతం లో రుణాలు కల్పించి, వారి ఆర్థిక స్థితిగతులను ప్రోత్సహిస్తున్నందుకు విజయవాడ నగర పాలక సంస్థ, మెగా అండ్ మిలియన్ ప్లస్ సిటీస్ క్యాటగిరీలో బెస్ట్ పెర్ఫార్మర్ గా అందుకోనున్న అవార్డు 2023-2024 సంవత్సరమునకు ఎంపికైంది.

**సమస్యలను పరిష్కరించేందుకు**

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కరించేందుకే ప్రజా ఫిర్యాదుల వేదికని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగరపాలక సంస్థ సంబంధిత వివిధ సమస్యలను ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదులు దరఖాస్తు చేసుకోగలరని కమిషనర్ కోరారు. ప్రతి సోమవారం లాగానే ఈ సోమవారం కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ తో సహా, జోనల్ కార్యాలయాల్లో కూడా నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు నగరపాలక సంబంధిత ఫిర్యాదులను జోనల్ లేదా ప్రధాన కార్యాలయంలో తమ ఫిర్యాదులు తెలుపవచ్చని తెలిపారు.

**అశ్వరావుపాలెం - మోదుమూడి మధ్య**

# బీటీ రోడ్డు నిర్మాణం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సహకారంతో అశ్వరావు పాలెం పంచాయితీలో బీటీ రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నట్లు సర్పంచ్ పంట్రాజు లంకమ్మ ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని అశ్వారావుపాలెం - మోదుమూడి గ్రామాల మధ్య ప్రధాన రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ.33 లక్షల నిధులతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టి సకాలంలో పూర్తి చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామాలలోని ప్రధాన రహదారుల సమస్య పరిష్కారం కోసం నిధులు కేటాయిస్తున్న కూటమి ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999